క్లుప్తంగా

చెరువు పనులకు శంకుస్థాపన



చెరువు పనులకు భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

వై.రామవరం: యర్రంరెడ్డిపాలెం గ్రామంలో రూ. 8.90లక్షలతో ఉపాధి పథకంలో అమృత్ సరోవర్ చెరువు తవ్వకానికి గురువారం భూమిపూజ చేశారు. ఏపీఓ ప్రకాశ్‌బాబు ఆధ్వర్య తన నిర్వహించిన ఈకార్యక్రమంలో ఎంపీపీ కడబాల ఆనందరావు, జడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి, ఎంపీటీసీ వీరమళ్ళ సుబ్బలక్ష్మిలు ముఖ్య అతిధులుగా పాల్గొని శంకుస్థాపన చేసారు. దీన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మాజీ జెడ్పీటీసీ రమణమ్మ, సచివాలయ మండల కన్వీనర్‌కనకరాజు, నాయకులు భారతిబాబు, మడి బాబి, గ్రామ వలంటీర్లు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటికీ వైద్యసేవలు



పరీక్షలు చేస్తున్న డాక్టర్ మహేష్

చింతపల్లిరూరల్: చింతపల్లి-3 సచివాలయ పరిధిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని వైద్యాధికారి మహేష్ ఆధ్వర్యంల నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వైద్య సేవలందుతున్నాయన్నారు. ఏఎన్ఎం విజయలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలని వినతి



జేసీ శివ శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న దళిత సంక్షేమ సంఘం నేతలు

గంగవరం: అగ్నిప్రమాద బాధితులను ఆదుకోవాలని కోరుతూ దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.పిచ్చయ్య, దళిత విద్యార్థి సంఘం నాయకుడు రోహిత్, బహుజన సంక్షేమ పరిషత్ నాయకులు ఎ.వి.రావు తదితరులు జిల్లా జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్‌ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరారు.

జగ్గవరంలో భూసార పరీక్షలు



మట్టి నమూనాలు సేకరిస్తున్న సిబ్బంది

కూనవరం: మండల పరిధిలోని జగ్గవరం గ్రామంలో భూసార పరీక్షల్లో భాగంగా పంటలేని పొలాల్లో మట్టి నమూనాలు సేకరించినట్టు వ్యవసాయాధికారి పీశ్రీలక్ష్మి గురువారం తెలిపారు. ఆ పరీక్షల అనంతరం పంటలకు ఎంత మోతాదులో ఎరువులు అవసరం ఉంటాయో తెలియజేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ అసిస్టెంట్ సీహెచ్ స్వాతి, సొసైటీ అధ్యక్షులు నోముల కొండలరావు, గ్రామ పెద్దలు గుజ్జుబాబు, కరక రాజకుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి డివిజన్ స్థాయి వాలీబాల్ పోటీలు

జి.మాడుగుల: శ్రీమత్స్య మాడుగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు పురస్కరించుకొని జి.మాడుగులలో డివిజన్ స్థాయి వాలీబాల్ పోటీలు ఏర్పాటుచేసినట్టు నిర్వాహకులు మత్స్యరాస కూర్మన్‌రాజు, బోనంగి అనిల్ తెలిపారు. ప్రథమ బహుమతి రూ.20,016, ద్వితీయ బహుమతి రూ.10,016 నగదు, షీల్డులను అందిస్తామని వారు పేర్కొన్నారు. వాలీబాల్ పోటీలను ఈనెల 27నుంచి 30 వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.600 చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9049246279, 6301747475 నంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.

సంక్షేమ సారథి సీఎం జగన్



కాంగుపుట్టులో ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తదితరులు



అరకులోయలో పర్యటిస్తున్న నాయకులు



కురిడిలో ఇంటికి స్టిక్కర్లు అతికిస్తున్న సర్పంచ్ లచ్చు,పార్టీ శ్రేణులు



కె.బందవీధిలో గ్రామస్తులకు కరపత్రాలు అందజేస్తున్న వలంటీర్, గృహసారథులు

సాక్షి,పాడేరు: జిల్లాలోని పాడేరు,అరకులోయ, రంపచోడవరం నియోజకవర్గాల పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు... మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని పార్టీ నేతలు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు,ప్రజాప్రతినిధులంతా ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. గ్రామాల్లో ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఇంటింటా పర్యటించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ఇంటి యజమానుల అనుమతులతోనే ఇంటికి కార్యక్రమం స్టిక్కర్లను అతికిస్తున్నారు.

హుకుంపేట: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, అర్హులందరికీ పారదర్శకంగా పథకాలు అమలు చేస్తున్నారని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని రాప పంచాయతీ గాంగుపుట్టు గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్యే పాల్గుణ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును, స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, మండల పార్టీ అధ్యక్షుడు కొండబాబు, సర్పంచ్‌లు లక్ష్మయ్య, అప్పలనాయుడు, ఎంపీటీసీలు నాగలక్ష్మి, సుశీల, నాయకులు వెంకట్, మహేష్, భూషణ్, ధర్మయ్య దొర, చిన్నబ్బి, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: మండలంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రఘునాథ్, కన్వీనర్ రంజిత్‌కుమార్, నాయకులు గణేష్, రాధ, అర్జున్, నర్సింగ్, గులభి, లక్ష్మణ్‌కుమార్, జ్యోతి వలంటీర్లు కృష్ణవేణి, మేరీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: మండలంలోని కురిడి పంచాయతీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ లచ్చు , నాయకులు కామేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ మహాదేవ్, త్రినాథ్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో కిలంకోట సచివాలయం పరిధి కె.బందవీధి, వంతాల పంచాయతీలో పలు గ్రామాలు, భీరం, నుర్మతి, గడుతూరు, సింగర్బ ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమంలో నాయకులు, గ్రామ వలంటీర్లు, కన్వీనర్లు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మండలంలోని పాములేరు పంచాయతీ పరిధిలోని కాకూరు, ఎల్లువాడ గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సార్ల లలిత కుమారి, నాయకులు సార్ల లింగారెడ్డి, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: గొబ్బిలమడుగు, దోనెలపాలెం, బోనంగిపాలెం గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సవిరెల చంద్రులు , గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: రేఖపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు బందం విజయలక్ష్మి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుయడు చిక్కాల బాలు, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి బొడ్డు సత్యనారాయణ, కన్వీనర్లు మామిడి బాలాజీ, చీమల కాంతారావు, మడకం కన్నారావు, నాయకులు సత్తిబాబు, వెంగళరావు, నరేష్, జయరాజ్, వెంకటరమణ(కొండ), సూరినేని కొండ,గృహసారథులు తదితరులు పాల్గొన్నారు. రామవరంలో జగనన్నే మన భవిష్యత్ కార్యక్రమాన్ని సచివాలయ కన్వీనర్ ఆసు లక్ష్మణరావు ,మడి ముత్యాలరావు,సోడె రాజబాబుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

గంగవరం : మొల్లేరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొటికలపూడి రామతులసి, సర్పంచ్ కుంజం లక్ష్మి , మొల్లేరు సొసైటీ చైర్మన్ తలారి తిరుపతిరావు, ఉప సర్పంచ్ వీర్రాజు, సచివాలయ కన్వీనర్ శ్రీను, నేతలు జగదీష్, బలిజ జంబూ, రామకృష్ణ, జయరాజు, సూరిబాబు, కాటమస్వామి , మేడిశెట్టి రమణ, ఉదయ్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



కాకూరులో గిరిజనులకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సార్ల లలిత కుమారి



దోనెలపాలెంలో కార్యక్రమంలో సర్పంచ్ చంద్రుడు, గృహసారథులు



రేఖపల్లిలో గ్రామస్తులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న నేతలు



మొల్లేరులో జరిగిన కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ రామతులసి, సర్పంచ్ లక్ష్మి తదితరులు

ఎనిమిది మందికి కోవిడ్ పాజిటివ్

రాజవొమ్మంగి: మండలంలో గురువారం ఎనిమిది కోవిడ్ పాజిటివ్ కేసులు నమోదు అయినట్లు రాజవొమ్మంగి, లాగరాయి, జడ్డంగి పీహెచ్‌సీల వైద్యాధికారులు తెలిపారు. రాజవొమ్మంగి పీహెచ్‌సీలో 16 మందికి పరీక్షలు నిర్వహించగా నాలుగు పాజిటివ్ నమోదయ్యాయి. జడ్డంగి పీహెచ్‌సీలో ముగ్గురిని పరీక్షించగా రెండు, లాగరాయి పీహెచ్‌సీలో ఇద్దరికి కోవిడ్ పాజిటివ్‌నమోదు అయినట్లు వైద్యాధికారులు లిఖిత, సుజి, డాక్టర్ రవీంద్ర తెలిపారు.

ఏకలవ్యలో ఇద్దరికి..

స్థానిక ఏకలవ్య పాఠశాలలో గురువారం రెండు కోవిడ్ పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. ఎంపీడీవో బాపన్నదొర, ఎంఈవో తాతబ్బాయిదొర పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు చేపట్టాలని ప్రిన్సిపాల్ వెంకటకృష్ణారావు, సిబ్బందిని ఆదేశించారు. కోవిడ్ సోకిన ఇద్దరిని ఐసోలేషన్‌లో ఉంచారు. పాఠశాల పరిసరాల్లో శానిటేషన్ చర్యలు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పక్కాగా ఫీవర్ సర్వే



మాట్లాడుతున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, పక్కన ఈవోపీఆర్డీ పాపారావు

గూడెంకొత్తవీధి: గ్రామాల్లో ఫీవర్ సర్వేను పక్కాగా చేపట్టాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జ్వరబాధితులపై చేపట్టాల్సిన సర్వేపై మండల పరిషత్ కార్యాలయలలో వైద్యారోగ్యశాఖ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, సచివాలయ మహిళా పోలీసులతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలిచ్చారు. ఈవోపీఆర్డీ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే గ్రామాభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీటీసీ వెంకట రామిరెడ్డి

ఎటపాక: ప్రతీ ఒక్కరి సహకారం, ఐక్యతతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని పురుషోత్తపట్నం ఎంపీటీసీ సభ్యులు గొంగడి వెంకట రామిరెడ్డి అన్నారు. పురుషోత్తపట్నం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బుద్దా ఆదినారాయణ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ పంచాయతీలో ప్రధాన సమస్యల పరిష్కారానికి తీర్మానం ఆమోదం అవసరమన్నారు. రెండు సమస్యల పరిష్కారానికి సభ ఆమోదం తెలిపింది. తాగునీరు, రహదారులు సమస్యలు వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ చెప్పారు. అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

సుబ్బయ్య ఆశయ సాధనకు కృషి

చింతూరు: సీపీఎం నాయకుడు సోడె సుబ్బయ్య ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని నాయకులు అన్నారు. మండంలోని గూడూరులో గురువారం సుబ్బయ్య స్మారక స్థూపాన్ని పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి సుబ్బయ్య చేసిన సేవలు మరువలేనివన్నారు. నాయకులు సురేష్, శ్రీనివాస్, సీతారామయ్య, వెంకట్, సుబ్బయ్య, రామయ్య పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత



బీమా చెక్కును అందజేస్తున్న బీఎం నాగరాజు

వై.రామవరం: మండలంలోని వై.రామవరం గ్రామానికి చెందిన చిక్కాల మరియమ్మ అనే లబ్దిదారునకు గురువారం స్థానిక ఎస్‌బీఐ బ్రాంచి మేనేజరు యు.నాగరాజు రూ.2లక్షల బీమా చెక్కును అందజేశారు. ఆయన మాట్లాడుతూ లబ్దిదారు భర్త చిక్కాల రాజు ఇటీవల మృతి చెందారని, ఆయన ఎస్‌బీఐ ద్వారా ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం పొంది ఉన్నారన్నారు. నామినీ అతని భార్య మరియమ్మకు రూ.2 లక్షల బీమా మంజూరు కాగా, చెక్కు అందజేశామన్నారు. ఇలా తమ బ్రాంచిలోని ఖాతాదారులకు ఈ పథకంలో బీమా చేయిస్తున్నామన్నారు. ఈ పథకం గురించి తెలియని వారికి అవగాహన కల్పించి, బీమా చేయగా ఇంతవరకు సుమారు 15 మందికి బీమా చెక్కులను అందజేశామన్నారు. క్యాషియర్లు దీపక్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సమ్మెటివ్ పరీక్షలు



ఆశ్రమ పాఠశాలలో పరీక్షలను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఈవో ఉదయ్‌కుమార్



విద్యార్థులకు సూచనలిస్తున్న ఎంఈవో రామచంద్రరావు

సాక్షి,పాడేరు: జిల్లాలోని అన్ని యాజమాన్య ఉన్నత పాఠశాలల్లో 9వ తరగతి విద్యార్థులకు గురువారం నిర్వహించిన సమ్మెటివ్ ఎసెస్‌మెంట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. డిప్యూటీ జిల్లా విద్యాశాఖాధికారి(పరీక్షల విభాగం)డి.ఉదయ్‌కుమార్ పాడేరు మండలంలోని శ్రీకృష్ణాపురం, డోకులూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను సందర్శించి, సమ్మెటివ్ ఎసెస్‌మెంట్ పరీక్షను తనిఖీ చేశారు. విద్యార్థుల రాత బాగుందని ఆయన అభినందించారు. ఎంఈవోలు, హెచ్‌ఎంలు కూడా ఈ పరీక్షను పర్యవేక్షించారు.

దుంబ్రిగుడ: మండలంలోని పాఠశాలల్లో 1 నుంచి 9వ తరగతుల విద్యార్థులకు ఎస్‌ఏ-2 పరీక్షలు నిర్వహిస్తున్నట్టు రామచంద్రరావు అన్నారు.గురువారం కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఆయన సందర్శించి పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో గురువారం నిర్వహిస్తున్న ఎస్‌ఏ పరీక్షల నిర్వహణను పరిశీలించారు. ఈ నెల 20 నుంచి 28వ తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 8 గంటల నుంచి 11.15 వరకు నిర్వహణ జరుగుతుందన్నారు. పాఠశాల ప్రత్యేకాధికారి సుజాత తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యాధికారిపై దాడికి ఖండన

పాడేరు రూరల్ : విధి నిర్వహణలో ఉన్న పశుసంవర్ధక శాఖలో పని చేస్తున్న పశువైద్యాధికారిపై దాడి చేయడం సరైన పద్ధతి కాదని ఈ దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్టు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎల్. గణేశ్వరరావు సాగిరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డుంబ్రిగూడలో పశువైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ జి.గౌతమ్‌పై దాడికి పాల్పడిన అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం బూరుగుపాలెంకు చెందిన శెట్టి రమణను తక్షణమే అరెస్ట్ చేయాలన్నారు. ఇలాంటి సంఘటనలతో ఉద్యోగుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

భక్తులకు వితరణ



భక్తులకు ఘటం, సారె తదితర వస్తువులను అందజేసిన వ్యవస్థాపకుడు వెంకటరామయ్య

అడ్డతీగల: పవనగిరి క్షేత్రం ద్వారా గురువారం నాలుగు గ్రామాల గిరిజనులకు గంగాలమ్మ పుట్టింటి చీర, సారె వితరణ గావించారు.పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వై.రామవరం మండలం కొయితిగొంది, ముర్వలవాడ, నెల్లికోట, వట్టిగడ్డ గ్రామాలకు చెందిన గిరిజన మహిళలకు గిరిజన ఆచార సంప్రదాయం ప్రకారం వారి స్వగ్రామాల్లో గంగాలమ్మ జాతర జరుపుకునేందుకు అనువుగా పుట్టింటి చీర, సారె, పూజా సామగ్రి, ఘటం తదితర వస్తువులను అందజేశామని తణుకు వెంకటరామయ్య చెప్పారు. కొయితిగొందిలో అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి నిరాశ్రయులైన కుటుంబానికి 50 కిలోల బియ్యం, స్టీలు సామగ్రి, దుప్పట్లు, దుస్తులు అందజేశామన్నారు. పవనగిరిలో వేంచేసిన గంగాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

విధుల్లో నిర్లక్ష్యం తగదు



రికార్డులు తనిఖీ చేస్తున్న జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటస్వామి

పాడేరు రూరల్ : గ్రామ సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న పశుసంవర్ధక శాఖ సహాయకులు సమయపాలన పాటించి రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జి.వెంకటస్వామి అన్నారు. పాడేరు మండలం తుంపాడ, గుత్తులపుట్టు హుకుంపేట మండలం గూడ, దాలిగుమ్మడి, సన్యాసమ్మపాలెం తదితర రైతు భరోసా కేంద్రాలను గురువారం ఆయన సందర్శించారు. రికార్డులను తనిఖీ చేశారు. గ్రామ సచివాలయల పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న వాక్సినేషన్ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. రైతుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. గ్రామాల్లో రైతులు పశువైద్య శిబిరాలు నిర్వహించాలని కోరితే తప్పనిసరిగా నిర్వహించి పశువులు, మేకలు, తదితర మూగ జీవాలకు తప్పనిసరిగా వైద్య చికిత్సలు అందించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతతో పని చేయాలన్నారు.

నైపుణ్యంతోనే ఉపాధి అవకాశాలు

- జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రశాంత్‌కుమార్



శిక్షణ పూర్తి చేసుకున్న యువతలో ప్రశాంత్‌కుమార్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు

అరకులోయ రూరల్: శిక్షణ, నైపుణ్యంతోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధ్యమని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఐటీఐలో వివిధ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న 21 మంది యువకులకు గురువారం ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న ప్రతీ యువతీ యువకులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్య శిక్షణను సద్వినియోగంచేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరావు, మేనేజర్ శేఖర్ పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు వేగవంతం

- గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కొండలరావు ఆదేశం



సీకరి ఆశ్రమ పాఠశాలలో అదనపు భవన నిర్మాణాలను పరిశీలిస్తున్న డీడీ కొండలరావు

పెదబయలు: మన బడి నాడు-నేడు పథకంలో ఎంపికైన పాఠశాలల్లో పనులు వేగవంతం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కొండలరావు ఆదేశించారు. గురువారం మండలంలోని సీకరి గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో నాడు-నేడు అభివృద్ధి పనులను పరిశీలించారు. మిగిలిన పనులు వేగవంతం చేయాలని హెచ్‌ఎంను ఆదేశించారు. పాఠశాల రికార్డులు, విద్యార్థుల హాజరు, స్టాక్ రూమ్‌ను పరిశీలించారు. సమ్మెటివ్ అసెస్మెంట్-2 పరీక్షలు రాస్తున్న విద్యార్థులను పరిశీలించారు. అనంతరం సీకరి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని అలమగుండాలు, కూడాసింగి కాగువలన, లువ్వాసింగి, కోదువలస, పూటూరు ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. నాడు-నేడు పనులు, పాఠశాల రికార్డులు, జగనన్న గోరుముద్ద పథకం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తూ అనేక మార్పులు తీసుకొచ్చిందన్నారు. అందుకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలని కోరారు. హెచ్‌ఎం చలపతిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సొవ్వలో సెల్ టవర్ ప్రారంభం



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

దుంబ్రిగుడ: పంచాయతీ సొవ్వ పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ పాండొయి సొయిత ఎయిర్‌టెల్ సెల్ టవర్‌ను గురవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ దశాబ్దకాలం నుంచి సెల్ సేవలకు నోచుకోకపోవడంతో సర్పంచ్ చొరవతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో దీంతో స్పందించిన ప్రభుత్వం సెల్ టవర్ ఏర్పాటు చేయడంతో మారుమూల గ్రామాలకు సైతం సెల్ సేవలు అందుతున్నాయన్నారు. సాంకేతిక సేవలు అందుబాటులో రావడంతో ప్రభుత్వానికి గిరిజనులంతా రుణపడి ఉంటామన్నారు. నాయకులు అశోక్‌కుమార్, రాంప్రసాద్ నర్సింగ్‌రావు,ఉప సర్పంచ్ గాసిరాం, మాజీ ఎంపీటీసీ డేవిడ్‌రాజు, పంచాయతీ కార్యదర్శి సద్దు పాల్గొన్నారు.

రేపు చెరకుంపాలెంలో 'గడప గడపకు'

రాజవొమ్మంగి: మండలంలోని సంజీవనగరం, బోర్నగూడెం గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. చెరకుంపాలెం సచివాలయ పరిధిలో జరిగే ఈ కార్యక్రమానికి రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి హాజరుకానున్నారని, పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఘనంగా గంధం అమావాస్య పూజలు

కొయ్యూరు : స్థానిక నూకాంబిక ఆలయం గురువారం గంధం అమావాస్య(నెల పండగ) సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. నియోజకవర్గ గ్రామాల నుంచి భక్తులు ఎక్కువ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అరటి గెలలు, చీరలు, రవికెలు, తలనీలాల రూపంలో మొక్కుబడులు సమర్పించుకున్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు అమ్మవారిని దర్శించుకుని, పూజలు చేశారు. మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు వేగి గోపీకృష్ణ, పలువురు టీడీపీ నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు. తొలుత ధర్మకర్తలు వేగి శివగణేష్, వేగి రామరాజు తదితరుల ఆధ్వర్యంలో అమ్మవారిని పూలమాలలు, ఆభరణాలతో అలంకరించి పూజలు నిర్వహించారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు



మాట్లాడుతున్న జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు

సాక్షి,పాడేరు: జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు గురువారంతో ఘనంగా ముగిశాయి.గత వారం రోజుల నుంచి అగ్ని ప్రమాదాల నివారణలో అగ్నిమాపకశాఖ చేపడుతున్న చర్యలపై జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక అగ్నిమాపక కేంద్రంలో ముగింపు సమావేశాన్ని జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు నిర్వహించారు. ఎస్ఎఫ్‌వో కె.పి.నాయుడు,సిబ్బంది లక్ష్మణరావు, బాలకృష్ణ, శివాజీరాజు, క్రాంతికుమార్, మోహన్‌బాబు, బి.కొండలరావు, రాము, రాంబాబు, శివయ్య, త్రినాథ్, సత్యబాబు తదితరులు పాల్గొన్నారు.